

# నవభూమి

## హైదరాబాద్

20 ఫిబ్రవరి,2025 గురువారం | పేజీలు:11

www.epaper.navabhoomi.in


# అధికారంలోకి వస్తామని కేసీఆర్ పగటికలలు కంటున్నారు

- కేసీఆర్ ఒక సీజనల్ పొలిటీషియన్
- 14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తికి అభివృద్ధి ఎలా కనబడుతుంది
- రెవెన్యూ ,హౌసింగ్ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి19, నవభూమి ప్రతినిధి-** ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరిందన్నట్లు ఫాంహౌస్ దాటని దొరవారు అధికారంపై పగటికలలు కంటున్నారని రెవెన్యూ , హౌసింగ్ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎద్దేవా చేశారు. అధికారం కోల్పోగానే తనకు పదేళ్లు అధికారం కట్టబెట్టిన ప్రజలను మరిచి అజ్ఞాతంలోకి వెళ్లిన కేసీఆర్ కి, 14 నెలలుగా కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అభివృద్ధి ఏ విధంగా కనబడుతుంది. కేసీఆర్ ఒక సీజనల్ పొలిటీషియన్ , ఎన్నికలప్పుడు మాత్రమే ఆయనకు ప్రజలు గుర్తుకొస్తారు. 14 నెలల నుంచి ఫాంహౌస్ దాటని ఆయన స్థానిక ఎన్నికలు వస్తున్నాయని ప్రజల్లోకి వచ్చే ప్రయత్నం చేస్తున్నారని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. మేడిగడ్డ కుంగినప్పుడు గాని, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు గాని ఆయనకు ప్రజలు గుర్తుకురాలేదు. శాసనసభలో కీలకమైన తీర్మానాలు, కులగణన, ఎస్సీవర్గీకరణ, భూభారతి బిల్లు, తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానానికి కూడా కేసీఆర్ హాజరుకాలేదు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సైతం గైర్హాజరయ్యారు. తెలంగాణ ప్రజలు కష్టపడి కేసీఆర్‌ను ప్రతిపక్షంలో కూర్చోబెడితే, ఆయన ఏనాడు ప్రజాతీర్పును గౌరవించలేదు. అసెంబ్లీ వైపు కన్నెత్తి చూడలేదు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షనేత అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించాలి. కానీ కేసీఆర్ తాను ప్రజలు జవాబుదారీగా లేనట్లుగా ప్రవర్తిస్తున్నారు. ఆయన అసెంబ్లీకి వస్తే ఆయన పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ఏవిధంగా తిరోగమనదిశలోకి తీసుకెళ్లారు, పదేళ్లలో ఆయన చేసిన నిర్వాకాలను తప్పులను ఒక్కొక్కటిగా సరిచేసుకుంటూ 14 నెలల్లో తాము సాధించిన అభివృద్దిని సవివరంగా కేసీఆర్ ముందుంచుతాం. కాంగ్రెస్ భవిష్యత్ గురించి కాకుండా ముందుగా కేసీఆర్ తన భవిష్యత్తు, తన పార్టీ భవిష్యత్తు గురించి ఆలోచిస్తే బాగుంటుంది. కేసీఆర్ భవిష్యత్తుపై గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. పార్లమెంటు తీర్పే భవిష్యత్తులో ఉంటుంది. విపరీతమైన అప్పులు చేసి నెత్తినమీద మిత్తిల భారం పెట్టిపోయారు . పదేళ్లలో కేసీఆర్ చేసిన అప్పులకు తెలంగాణ సమాజం ఆయనను ఎన్నటికీ క్షమించదు. నువ్వు వద్దు, నీ పాలన వద్దూ మహాప్రభో అని తెలంగాణ ప్రజలు వదిలించుకున్నా ఇంకా వదిలేది లేదన్నట్లుగా కేసీఆర్ వ్యవహారం ఉంది

# వీలైనంత త్వరగా అమలులోకి భూభారతి

- భూమిని నమ్ముకున్న కష్టజీవులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
- రెవెన్యూ ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 19, నవభూమి ప్రతినిధి-** వీలైనంత త్వరగా భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకువస్తామని రెవెన్యూ ,హౌసింగ్ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. క్షుణ్ణంగా , సమగ్రంగా పరిశీలించి చిన్న చిన్న పొరపాట్లకు తావులేకుండా డ్రాఫ్ట్ భూభారతి విధివిధానాలను తయారు చేయాలని అధికారులకు సూచించారు. భూభారతి చట్టానికి సంబంధించి విధి విధానాల రూపొందించడంపై ఎం. సీ. హెచ్. ఆర్. డి. లో కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న వర్క్ షాప్ లో రెండవ రోజు బుధవారం నాడు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ భూమి మనిషి జీవనాధారం. అది కేవలం ఆస్తి మాత్రమే కాదు, రైతుల ఉపాధి, జీవితానికే పునాది అని రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తెలంగాణలో భూమికి సంబంధించి అనేక సమస్యలు వున్నా, గత ప్రభుత్వ నిర్వాకం వల్ల వాటికి సరైన పరిష్కారం దొరకలేదు. గతంలో తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల సమస్యలు మరింత తీవ్రమయ్యాయి. రైతులు తమ భూములను కోల్పోవాల్సి వచ్చింది. తొందరపాటు నిర్ణయాలతో రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించింది. సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసింది. ఈ పరిస్థితికి పరిష్కారంగా, తెలంగాణ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం రైతుల భూములకు భద్రత కల్పించడంతో పాటు, భూ రికార్డులను కచ్చితంగా పరిరక్షించడానికి రూపొందించబడింది. సామాన్యులకు రెవెన్యూ సేవలు అందుబాటులోకి తేవడం , ప్రభుత్వ ఆస్తులు, భూములను పరిరక్షించడం ప్రధాన బాధ్యతగా తమ ప్రభుత్వం పనిచేస్తుంది. వీటిని దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోవాలని అధికారులకు మంత్రిగారు సూచించారు. భూమిని నమ్ముకుని బతికే కష్టజీవులను ఈ ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు రైతుకు భూమికి సంబంధించిఏ కష్టం వచ్చినా రెవిన్యూ కార్యాలయాలలో పరిష్కారం లభించేలా విధి విధానాలను తయారు చేస్తామన్నారు సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, భూ చట్టాల నిపుణుడు సునీల్, సిసిఎల్ఏ పీడీ , సిఎం ఆర్ వో మకరంద్. సిసిఎల్ఏ సహాయ కార్యదర్శి లచ్చిరెడ్డి, పలు జిల్లాల కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు

# ప్లాట్‌లు కొన్న పేదలకు శుభవార్త

- రాష్ట్ర వ్యాప్తంగా గడిచిన 4 సంవత్సరాల నుండి రిజిస్ట్రేషన్ కాని ప్లాట్‌లు కొన్న పేదలకు శుభవార్త
- మార్చి 31 వరకు గడువు విధించిన ప్రభుత్వం



**హైదరాబాద్, ఫిబ్రవరి 19, నవభూమి ప్రతినిధి-** సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ (భూ క్రమబద్ధీకరణ పథకం) అమలులో వేగం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం అమలు ప్రగతిపై బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబులు పాల్గొన్నారు. ఎల్ఆర్ఎస్ పథకం అమలులో వేగం పెంచే కార్యక్రమంలో భాగంగా 25 శాతం రాయితీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ప్లాట్ కొనుగోలుదారులకు ఈ రాయితీని మార్చి 31 వరకు వెసులుబాటు కల్పించింది. దీంతో పాటు వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకోని వారికి, లే అవుట్లో పెద్ద సంఖ్యలో విక్రయం కాకుండా ఉన్న ప్లాట్ల రెగ్యులరైజేషన్కు పలు వెసులుబాట్లు కల్పిస్తూ మంత్రులు నిర్ణయం తీసుకున్నారు. ఒక లేఅవుట్లో 10 శాతం ప్లాట్లు రిజిస్టర్ అయి ఉండి మిగిలిపోయిన 90 శాతం ప్లాట్ లకు ఎల్ఆర్ఎస్ పథకంలో రెగ్యులరైజేషన్కు అవకాశం కల్పించారు. వీరు కూడా మార్చి 31 వరకు 25 శాతం రాయితీ పొందే అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ప్లాట్లు కొనుగోలు చేసి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కలిగిన వారికి కూడా 31 లోగా ఎల్ఆర్ఎస్ చేసుకుంటే 25 శాతం రాయితీ కల్పిస్తూ మంత్రులు నిర్ణయం తీసుకున్నారు. పేద ప్రజలు, గత నాలుగు సంవత్సరాల నుంచి ఎల్ఆర్ఎస్ దర ఖాస్తుల పరిష్కారం గురించి ఎదురు చూస్తున్నారు. పేదల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కల్పించిన అ వ కా శా న్ని న ద్వి ని యో గా గం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రులు విజ్ఞప్తి చేశారు. ఈ పథకాన్ని రోజువారీగా సమీక్షించి నిర్ణయించారు. ఎల్ఆర్ఎస్ అమలులో భాగంగా పలు వెసులుబాట్లు కల్పిస్తున్న నేపథ్యంలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలని, వీటి విషయంలో కఠినంగా వ్యవహరించాలని మంత్రులు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా ఎల్ఆర్ఎస్ పథకాన్ని సులభతరం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కోసం సంబంధించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్దనే చెల్లింపులు చేసి ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పురపాలక పట్టణ అభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల అభివృద్ధి గురించి చర్చ

**హైదరాబాద్ ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** బంజారా జాతి అభివృద్ధి గురించి హైదరాబాద్ తాజ్ మహల్ హోటల్ లో బుధవారం పలువురు బంజారా పెద్దలు చర్చించారు. మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, మాజీ ఎంపీ రవీందర్ నాయక్, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మాలోత్ కిషన్ లాల్ రాజ్ పుత్ లు బంజారాల అభివృద్ధి గురించి పలు విషయాలను చర్చించారు. బంజారాల సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి చర్చించాలని నిర్ణయించారు. ఈ చర్చలో హైకోర్టు న్యాయవాదులు, పలువురు బంజారాల నాయకులు కూడా ఉన్నారు. కాంగ్రెస్ గూటికి రవీందర్ నాయక్?: కాగా మాజీ ఎంపీ ఒకనాటి బిఆర్ఎస్, ప్రస్తుత బిజెపి పార్టీ లో ఉన్న రవీందర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ లో చేరనున్నట్లు తెలిసింది



## రాజస్థాన్‌లో జాతీయ నీటిపారుదల మంత్రుల సమావేశం




**హైదరాబాద్, ఫిబ్రవరి 19, నవభూమి ప్రతినిధి-** రాజస్థాన్‌లో జాతీయ నీటిపారుదల మంత్రుల సమావేశంలో, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జల్ శక్తి యొక్క కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్ జల్ శక్తి మంత్రిత్వ శాఖ, ఐఎఎస్, జల్ శక్తి మంత్రిత్వ శాఖ, ఐఎఎస్, ఐఎఎస్, అనేక ప్రాతినిధ్యాలు ఇచ్చారు

1.కృష్ణ వాటర్స్ ఇష్యూలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవడం

2. పిఆర్ఎల్ఐఎస్, సీతారాం సాగర్ సమ్మక శరక్కా ప్రాజెక్టులకు ఆమోదం నిధులు

3. ముసి క్లీనింగ్/ పునరుజ్జీవనం గోదావరి- ముసి లింక్ కోసం నిధులు

4. ఎన్‌డిఎస్‌ఏ నివేదిక ప్రారంభ సమర్పణ

## జూబ్లీహిల్స్ నివాసంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పుష్పాంజలి





**హైదరాబాద్, ఫిబ్రవరి 19, నవభూమి ప్రతినిధి-** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శివాజీ మహారాజ్ చిత్రపటానికి నివాళులు అర్పించిన మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, తదితరులు.

## నేటి బాలలే రేపటి పౌరులు రేపటి లక్ష్యం మరువరాదు: డాక్టర్ రవి శేఖర్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, నవభూమి ప్రతినిధి-** నేటి బాలలే భావి భారత పౌరులని భారతావని సారథులై భావితరాన్ని నడిపిస్తారని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధికారిక యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి అన్నారు.బుధవారం ఆయన కళ్యాణ్ నగర్ వెంచర్ శ్రీ సారథి నగర్ సొసైటీ లోని శ్రీ ఆదర్శ ఫౌండేషన్ లోని అనాథ శరణాలయాన్ని సందర్శించి అనాథ పిల్లలతో అధిక సమయాన్ని వెచ్చించి వారితో గడిపి పిల్లల హక్కులు- చదువు,సంక్షేమం తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించి రేపటి లక్షం మరువరాదని వారికి చెప్పారు. వారితో సరదాగా గడిపారు. అనంతరం వారికి తన స్వంత (సౌజన్యముతో) ఖర్చులతో ఆటవస్తువులు తో పాటు బట్టలు అందజేశారు. ఈ సందర్భముగా అనాథపిల్లలు సంతోషం తో కేరింతలు కొట్టారు. అనాథ శరణాలయానికి బియ్యము, పండ్లు , కూరగాయలు పంపిణీ చేశారు.అనాథ పిల్లలతో గడపడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని డాక్టర్ రవి శేఖర్ రెడ్డి అన్నారు ఆదర్శ ఫౌండేషన్ నిర్వాహకులు ఈ సందర్భముగా డాక్టర్ రవి శేఖర్ రెడ్డి కి కృతజ్ఞత తెలియజేశారు.. కార్యక్రమములో శ్రీ ఆదర్శ ఫౌండేషన్ నిర్వాహకులు, సంఘసేవకులు మాచర్ల పీటర్ పాల్, వినోద్ కుమార్, నాగరాజు, భరత్ కుమార్, రమేష్ పాల్గొన్నారు



# సైబర్ సెక్యూరిటీపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్
- ముగిసిన సైబర్ సెక్యూరిటీ షీల్డ్-2025 సదస్సు




**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 19:** సైబర్ సెక్యూరిటీపై ప్రతీ సంస్థ ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ సూచించారు. మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో "సైబర్ సెక్యూరిటీ షీల్డ్-2025"పై నిర్వహించిన రెండు రోజుల సదస్సు బుధవారం సాయంత్రం ముగిసింది. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ మాట్లాడుతూ డిజిటల్ ఇండియా ఆవశ్యకతపై చాలా సంవత్సరాల క్రితమే భారత ప్రధాని చొరవ తీసుకున్న విషయాన్ని గుర్తుచేశారు. సైబర్ వార్‌ఫేర్ గురించి ప్రస్తావించిన విషయం ఇప్పుడు వాస్తవంగా కనిపిస్తోందని ప్రస్తావించారు. 2016 సంవత్సరంలో పెద్ద నోట్ల రద్దు, కోవిడ్‌తో ఆజ్యం పోసిన తదుపరి పరిణామాలు భారతదేశంలో డిజిటల్ లావాదేవీలను ప్రాచుర్యంలోకి తెచ్చాయని తెలిపారు. సమాజం మరింతగా డిజిటలైజ్ చేయబడిందని, సైబర్ సెక్యూరిటీ బెదిరింపులు కూడా గణనీయంగా పెరిగాయని వివరించారు.

కార్పొరేట్ సంస్థలు, స్టార్టప్‌లు తప్పనిసరిగా సైబర్ సెక్యూరిటీపై దృష్టి పెట్టాలని, సైబర్ బెదిరింపుల నుండి తమ సంస్థలను సురక్షితంగా ఉంచుకోవాలని సూచించారు. సైబర్ సెక్యూరిటీ పెద్ద కంపెనీలు, టెక్ దిగ్గజాలకు మాత్రమే అని స్టార్టప్‌లు భావించవద్దని, నూతన భారతావనికి సంస్థలు వెన్నెముక అని చెప్పారు. అవి భారత ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజన్లు. సైబర్ సెక్యూరిటీ బెదిరింపులు మరే ఇతర సంస్థలాగే వారికి ఎక్కువగా ఉంటాయి. హానికరమైన సాఫ్ట్‌వేర్, రాంసోమవేర్ దాడుల నుండి ఫిషింగ్ వరకు ఇతర సంస్థల మాదిరిగానే స్టార్టప్ లు కూడా సైబర్ ఎటాక్‌లకు గురవుతాయని తెలియజేశారు. కొత్తగా స్థాపించబడిన వ్యాపారానికి చాలా నష్టాన్ని కలిగిస్తాయని, వారి ప్రతిష్టను దెబ్బతీసి భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తుందని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను రక్షించడం బాధ్యత అని, తెలంగాణ రాష్ట్రంలో సేఫ్, రెసిలెంట్ సైబర్ స్పేస్‌ని నిర్ధారించే బాధ్యత సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్ ఏస్ఓసీకి ఇవ్వబడిందని తెలిపారు. స్టేట్ డేటా సెంటర్ ఏస్ఓసీలో సైబర్ బెదిరింపులు, దాడుల నుండి ప్రభుత్వ ఆస్తులను రక్షించే సామర్థ్యాలను అమలు చేయడానికి 2017లో ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఇన్నేళ్లలో ఒక్క భద్రతా ముప్పు కూడా సంభవించకుండా తెలంగాణ పోలీసులు తమ సత్తాను మరోసారి నిరూపించుకున్నారని ప్రశంసించారు. ఐఐటి హైదరాబాద్, ఐఎస్బీ, నల్సార్ లతో అవగాహన ఒప్పందాలను కుదుర్చుకున్నందుకు షీల్డ్‌ను ఆయన అభినందించారు. తప్పనిసరిగా సి-డాక్, సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్‌ను కూడా చూడాలని సూచించారు. టీజీసీఎస్బీ డైరెక్టర్ శిఖా గోయెల్ మాట్లాడుతూ షీల్డ్ 2025 తొలి ప్రయత్నం చాలా సంతృప్తికరంగా ఉందని అన్నారు. షీల్డ్ కోసం కీలకమైన ఫోకస్ ప్రాంతాలైన రంసోమవేర్, క్రిప్టో కరెన్సీ, డీప్‌ఫేక్స్, సోషల్ మీడియా, ఏమ్ఏస్ఏమ్ఈల కోసం సైబర్ రెసిలెన్స్, డీ కోడింగ్ నేషన్-స్టేట్ యాక్టర్స్, డిజిటల్ యుగంలో మహిళలను రక్షించడం, కొంత అంశాలపై దృష్టి సారించామని చెప్పారు. 14 రాష్ట్రాల నుంచి వేయి మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మొహంతి స్వాగతోపన్యాసం చేశారు.

ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ జోయెల్ డేవిడ్, సైబర్ సెక్యూరిటీ ఎస్పీ హర్షవర్ధన్, సైబర్ క్రైమ్ ఎస్పీ దేవేందర్ సింగ్, మాదాపూర్ డీసీపీ వినీత్ కుమార్, ఎస్సీఎస్సీ సీఈఓ నవేద్ ఖాన్, సెక్రటరీ జనరల్ రమేష్ కాజా తదితరులు పాల్గొన్నారు.

# మల్కం చెరువు తరహాలో తటాకాల సుందరీకరణ

- శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి
- హెచ్ఎండీఏ అధికారులతో కలిసి చెరువుల పరిశీలన





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 19:** శేరిలింగంపల్లి జోన్ లో తటాకాలను పూర్తిస్థాయిలో సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు జోనల్ కమీషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి తెలిపారు. మల్కం చెరువు తరహాలో గంగారం పెద్ద చెరువు, పటేల్ కుంట చెరువులను అభివృద్ధిపరిచి ఆహ్లాదానికి నెలవుగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి బుధవారం పటేల్ కుంట, గంగారం చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ హెచ్ఎండిఏ నిధులతో చెరువుల అభివృద్ధి, సుందరీకరణ చర్యలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. చెరువుల విస్తీర్ణం గుర్తించి చుట్టూ పటిష్టమైన బండ్ ఏర్పాటు, లాన్, వాకింగ్ ట్రాక్, విద్యుత్ లైట్లు, చిన్నారులకు ఆట పరికరాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి సమర్థమైన ప్రణాళికలను రూపొందించాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి అధికారులకు సూచించారు. చెరువుల సుందరీ కరణ, అభివృద్ధికి సంబంధించిన పనులకు ఎటువంటి ఆటంకం లేకుండా ముందస్తుగా న్యాయపరమైన అంశాలన్నింటిని పరిష్కరించి ముందుకు సాగాలని ఆదేశించారు. మాల్స్, హాల్స్ లకు ప్రత్యామ్నాయాలుగా పచ్చదనంతో ఆహ్లాదం అందించేలా చెరువుల సుందరీకరణ చేస్తామన్నారు. ప్రతి చెరువును పిక్నిక్ స్పాట్ గా మలచి శేరిలింగంపల్లి జోన్ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేసేలా చర్యలు చేపడతామని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు. వీటి పర్యవేక్షణపై ఏర్పాటు చేసిన అధికారులు విలువైన స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా నిఘా పెట్టాలని, చెరువుల పరిసరాలలో నిర్మాణ, ఇతర వ్యర్థాలు వేయకుండా పకడ్బందీగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ సీఈ రవీందర్, చందానగర్ సర్కిల్ ఉప కమీషనర్ పి.మోహన్ రెడ్డి, ఏఎమ్ఓహెచ్ డాక్టర్ కేఎస్ రవి, డీఈ దుర్గాప్రసాద్, ఇరిగేషన్ డీఈ నళిని, హెచ్ఎండిఏ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు

**హైదరాబాద్, ఫిబ్రవరి19, నవభూమి ప్రతినిధి-** చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ నల్గొండ పట్టణంలోని శివాజీ నగర్ లో గల శివాజీ విగ్రహానికి ఆయన జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం డాక్టర్ కేశవులు మాట్లాడుతూ యోధుల ధైర్య సాహసాలు నాయకత్వానికి గుర్తుగా శివాజీ జన్మదినం జరుపుకోవడం మరియు మరట్వాడ సామ్రాజ్యాన్ని స్థాపించి మతసామరస్యానికి రక్షణగా పరిపాలన సాగించాడని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నోముల క్రాంతి యాదవ్, తాళ్ల నిరంజన్, ఎన్ రాజేంద్రప్రసాద్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## చత్రపతి శివాజీ 395వ జయంతి



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని చైతన్యపురి లోని శివాజీ మహారాజ్ విగ్రహానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మొగలుల నియంతృత్వ పాలనను అంతమొందించి.. మరాఠా సామ్రాజ్యాన్ని నిర్మించిన మహనీయుడు శివాజీ మహారాజ్ అని ఈ సందర్భంగా కొనియాడారు. ఆయన ధీరత్వం, పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమన్నారు. కార్యక్రమంలో నాయకులు దాము మహేందర్ యాదవ్, ఆకాష్ , విజయ్ కుమార్ , శివ ఓజా , నాగేందర్ శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు

## కుషాయిగూడలో గోవింద్ నాయక్ సంతాపసభ: నివాళ్లు అర్పించిన నాయకులు



**ఏఎస్ రావు నగర్, ఫిబ్రవరి19,(నవభూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సెంట్రల్ ఇన్స్టిట్యూట్ అఫ్ ప్లాస్టిక్ ఇంజనీరింగ్ టెక్నాలజీ(సిపెట్) ఉద్యోగి ఏ ఎస్ రావు నగర్ భవానినగర్ కాలనీవాసి శ్రీ గోవింద్ నాయక్ లేనిలోటు తీర్చలేనిదని గోవింద్ మిత్రమండలి సభ్యులు అన్నారు. గత నాలుగు రోజుల క్రితం గుండెపోటుతో గోవింద్ నాయక్ మృతి చెందాడు. బుదవారం కాప్రా సర్కిల్ కుషాయిగూడ అన్నపూర్ణ ఎస్టేట్ లో గోవింద్ మిత్రమండలి అధ్వర్యంలో ఘనంగా సంతాపసభ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావనిరెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి లు హాజరై గోవింద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు కున్నారు. సిపెట్ ఉద్యోగిగా గోవింద్ నిభద్ధతతో పని చేస్తూ ఎంతో మంది విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించారని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో అన్నపూర్ణ ఎస్టేట్ రాంమోహన్ రావు వాసిరెడ్డి శివప్రసాద్, కొత్తపల్లి రాంబాబు, బదార్ల సాంబశివరావు, ఉప్పలపాటి రఘు, శ్రీనివాసరావు (శేషు), సిహెచ్ నాగభూషణం(భోస్), ఎస్ఆర్ శ్రీనివాస్, సిపెట్ సంస్థ ఉద్యోగులు, భవానినగర్ కాలనీవాసులుతదితరులు నివాళ్లు అర్పించారు

### హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కొనసాగాలని

# పదేళ్లకే పరిమితమైన కేసీఆర్

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు లక్షల కోట్ల రూపాయలు పంచిన ఎందుకు ఓడిపోయానో అర్థం కాలేదని ఐదు ఏళ్లు తిరగకుండానే వాపోవలసిన పరిస్థితి కల్యాణ లక్ష్మి ,షాది ముబారక్, నుంచి రైతుబంధు ,దళిత బంధు డబుల్ బెడ్ రూమ్, ఇండ్ల దాకా ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిన అవేవీ కేసీఆర్ ఓటమి కోరల నుంచి కాపాడలేకపోయయని బుధవారం నాడు వనస్తలిపురంలోని రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో లిడిసిసి అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ అన్నారు కేవలం సంక్షేమ పథకాలే ఓట్లు రాల్చవని తాజాగా జరిగిన ఢిల్లీ ఎన్నికల ఫలితాల రూపంలో మరోసారి రుజువయింది.

మహిళలకు ఉచిత ప్రయాణం రైతు బందు దళిత భందు కళ్యాణలక్ష్మి ,కేసీఆర్ కిట్టు విద్యుత్తు మిషన్ భగీరథ మిషన్ కాకతీయ ఇలాంటి పథకాలు ఏవి కూడా కేసీఆర్ ఓటమిని ఆపలేకపోయాయని అన్నారు. అలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉదాహరణలు నిజానికి ఓట్ల కోసము ఓటు బ్యాంకు కోసమో ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలను సంక్షేమ పథకాల పేరుతో అడ్డగోలుగా ప్రజల ఖాతాల్లోకి లక్షల కోట్ల రూపాయలు వేసినంత మాత్రాన ఎన్నికలలో గెలవడానికి లివీసా దొరికినట్టులి పని కాదు వాటికి ఒక పరిమితి ఉంటుంది. అభివృద్ధికి సంక్షేమానికి మధ్య సమౌతౌల్యం లేకపోవడమే అసలు సమస్య అని ఈ విషయాన్ని అర్థం చేసుకో లేకపోవడం వలన రాజకీయ పార్టీలు లిఅతడు కంటే ఘనుడు ఆచంట మల్లన్నలి అన్నట్లుగా ఒకదాన్ని మించి మరొకటి విచక్షణ రహితంగా హామీలు ఇచ్చుకుంటూ పోతున్నాయి.

ఈ పథకాల అమలుకు దొడ్డిదోవన కార్పోరేషన్ల పేరుతో లక్షల కోట్లు అప్పులు తెస్తున్నారు. బడ్జెట్ అప్పులను మాత్రమే లెక్కల్లో చూపుతూ బడ్జెట్ అప్పుల్ని దాటేసి మాయ చేసే ప్రయత్నం చేస్తున్నాయి. తెచ్చిన అప్పులను సద్వినియోగం చేస్తున్నాయి అంటే అది లేదు. అభివృద్ధి మృగ్యమై అప్పులు మాత్రమే మిగలడంతో ఆ అప్పుల తాలూకు అసలు వడ్డీలు కట్టే దారి తెలియక ప్రభుత్వ భూములు ఆస్తులు తాకట్టు పెట్టి తెగ నమ్మే దుస్థితికి దిగజారుతున్నాయి. గత ప్రభుత్వంలోని పాలకులు కేసీఆర్ సర్కార్ భూముల విక్రయాలు చేపట్టడం ఓఆర్ఆర్ ను 30 ఏళ్ల పాటు ఒక ప్రైవేట్ సంస్థకు కేవలం 7000 కోట్లకు లీజుకు కట్టబెట్టడం అందరికీ తెలిసిన విషయమే! గత పాలకుల వైఫాల్యాల మూలంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అప్పులతో కుదేలైందని తెలిసినా ప్రత్యర్థి పార్టీలు మరిన్ని హామీలు గుప్పించి అధికారంలోకి రావడం వాటిని నెరవేర్చే మార్గాలు కనిపించక నానా తిప్పలు పడుతుండడం అసలు విషాదం! సంక్షేమ పథకాలే తమను మళ్ళీ మళ్ళీ అధికారంపై కూర్చోబెడతాయని చాలామంది రాజకీయ నాయకులు విశ్వసిస్తారు గానీ కేవలం సంక్షేమం కేవలం అభివృద్ధి ఇలా ఏదో ఒక దానికి మాత్రమే కట్టుబడే ప్రభుత్వాన్ని ప్రజలు సహించలేరు. సంక్షేమానికి అభివృద్ధి తోడైనై సందర్భాల్లో మాత్రమే అధికారంలో ఉన్న పార్టీకి మరో అవకాశాలు ఇస్తారని ఎన్నికల్లో గెలుపోటములకు ఇంకా చాలా కారణాలు చేస్తాయని ఇలా చాలా సందర్భాల్లో వెల్లడైంది. డబ్బు కన్నా బలమైన ఆశ కోపం సానుభూతి వంటి భావోద్వేగాలు ఎన్నికల



సమయంలో ప్రజల ఆలోచన ధోరణి పై ప్రధానంగా ప్రభావం చూపుతాయి అంటారు రాజకీయ విశ్లేషకులు. ప్రస్తుత ప్రభుత్వ పాలన తీరును నాయకుల అవినీతి అక్రమాల కబ్జాల వంటి వాటిపై కోపం వంటివి ప్రజలను పోలింగ్ బూతులు వైపు నడిపిస్తాయి అన్నది వారి విశ్లేషణ ప్రతిపక్ష నేతలను అధికార పార్టీ అన్యాయంగా జైల్లో పెట్టిందన్న భావన ప్రజల్లో వచ్చినప్పుడు ఆ సానుభూతి విపక్షానికి ఆయుధమై అధికార పార్టీ ముంచినా ఉదాహరణలు మన కళ్ళముందే చాలా ఉన్నాయి. నాయకుల అహంభావాన్ని ప్రజలు ఎక్కువ కాలం సహించలేరు అనేది నిజం.

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిందే

- సీపీఎం జిల్లా కార్యదర్శి పి యాదయ్య
- రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం ద్వంద వైఖరి వీడాలి





**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19 (నవభూమి ప్రతినిధి):** 2007లో పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల సర్టిఫికెట్ ఒకటి రద్దయిన ఊరుకోబోమని, పేదలందరికీ ఇళ్లస్థలాలు ఇవ్వాల్సిందేనని సీపీఎం జిల్లా కార్యదర్శి పి యాదయ్య డిమాండ్ చేశారు. సీపీఎం నాయకత్వంలో ఆర్డీవో సమక్షంలో రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యంతో జరగాల్సిన చర్చలకు నాగన్ పల్లి, పోల్కంపల్లి రాయపోల్, ముకునూరు గ్రామాల నుంచి వందలాది మంది పేదలు తరలివచ్చారు. అయితే చర్చలకు రామోజీ ఫిలిం సిటీ ప్రతినిధులు గైర్హాజరయ్యారు. దీంతో ఆర్డీవో అనంత రెడ్డి చర్చలు మళ్ళీ జరుపుతామని ప్రకటించడంతో సీపీఎం నాయకులు బాధితులతో కలిసి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా ప్రభుత్వమే ఇచ్చిన ఇళ్ల స్థలాలలోకి పేదలు అడుగు పెట్టకుండా అడ్డుకుంటున్న రామోజీ సంస్థల యాజమాన్యంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఫిలిం సిటీ యాజమాన్యం ద్వంద వైఖరి వీడి పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను వెంటనే చూపాలని, ఇప్పటికే ఇండ్ల స్థలాలు సర్టిఫికెట్ ఇచ్చిన వారందరికీ స్థలాలు చూపాల్సిందేనని డిమాండ్ చేశారు.

లేనిపక్షంలో పేదల పక్షాన సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగల్ల భాస్కర్, సామెల్, జగదీష్, కే జగన్, ఈ నర్సింహ, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి సిహెచ్ బుగ్గ రాములు, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ జంగయ్య, పీ జగన్, పీ అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు టి నర్సింహ, మండల కమిటీ సభ్యులు ఏ వెంకటేష్, సిహెచ్ నర్సింహ, ఏ నర్సింహ, ఆనంద్, నాయకులు అశోక్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# సీసీ రోడ్లతో అభివృద్ధి వేగవంతం

## బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి

## సీసీ రోడ్లను పరిశీలించిన బీజేవైఎం నేతలు



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19 (నవభూమి ప్రతినిధి): సీసీ రోడ్లతో అభివృద్ధి వేగవంతం అవుతుందని బీజేవైఎం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి అన్నారు. యాచారం మండలం నజ్దిక్ సింగారం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టడం సంతోషకరమని అన్నారు. గ్రామంలో సీసీ రోడ్లను పరిశీలించిన అనంతరం నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వానికి, మాజీ ఎంపీపీ కొప్పు సుకన్యా భాష కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కదారి జంగయ్య యాదవ్, బొల్లు జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# కుక్కల దాడిలో నెమలికి గాయాలు

## రక్షించి అటవీశాఖ అధికారులకు అప్పగింత






ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19 (నవభూమి ప్రతినిధి): నెమలిని కుక్కలు వెంబడించి గాయపరుస్తుండగా అటుగా వెళ్తున్న యువకులు రక్షించి అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ సంఘటన ఇబ్రహీంపట్నంలో బుధవారం చోటు చేసుకుంది. ఇబ్రహీంపట్నం చెరువు కట్టపై నెమలిని నాలుగైదు వీధి కుక్కలు వెంబడించి గాయపరుస్తుంటే అక్కడే వాకింగ్ చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ గౌడ్ మరో ఇద్దరు యువకులు దానిని రక్షించి అటవీశాఖ అధికాలు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న వెంటనే అటవీశాఖ టెక్నికల్ అసిస్టెంట్ బానూరి శ్రీనివాస్ రెడ్డి అక్కడికి వెళ్లి నెమలికి సురక్షితంగా పశు వైద్యశాలకు తీసుకెళ్లి చికిత్స చేయించాడు. నెమలి కోలుకున్న అనంతరం దగ్గరలోని అటవీ ప్రాంతంలో వదిలేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, యువకులను అటవీ శాఖ అధికారులు అభినందించారు

# చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించిన రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్-నవభూమి: గాజుల రామారం డివిజన్లో చత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో బిజెపి నాయకులు, కార్పొరేటర్ రావుల శేషగిరి,ఆకులసతీష్ తో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కరుడుగట్టిన రాజుల్ని సైతం ఎదిరించి

# మట్టి కరిపించిన యోధుడు ఛత్రపతి శివాజీ

## ■ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి, ఫిబ్రవరి 19, (నవభూమి ప్రతినిధి) : స్వరాజ్యం కోసం, ధర్మస్థాపన కోసం మొఘలులను, ఎంతో మంది కరుడుగట్టిన రాజుల్ని సైతం ఎదిరించి మట్టికరిపించిన యోధుడు ఛత్రపతి శివాజీ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ 395'వ జన్మదినం సందర్భంగా అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ రోడ్ నెంబర్ 9 లో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.దేశం కోసం ప్రాణాలను సైతం అర్పించాలని సందేశాన్నిచ్చిన దేశభక్తుడు. అలాంటి గొప్ప యోధుడి అడుగు జాడల్లో మనం అంతా



నడవాలన్నారు. శివాజీ జయంతి వేళ ఆయనలో ఉన్న విధంగా ధైర్యసాహసాలు, మంచి తనం, అన్యాయంను ఎదుర్కొనే సాహసం, ధర్మస్థాపనకు, అధర్మంను కూకటి వేళ్లతో పెకిలి వేసేందుకు అవసరమైతే ఎంతకైన పోరాడాలని ఆయన జీవితంలోని సంఘటనల ఆదర్శంగా తీసుకుని వారి ఆశయ సాధనకై మనమందరం కృషి చేయాలన్నారు. అనంతరం స్థానిక నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఘనంగా సన్మానించారు, అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా వడ్డించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా కార్యదర్శి పులిగోల్ల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు విజయ్, డివిజన్ నాయకులు అంకిత్, స్థానిక డివిజన్ లోని బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కూకట్ పల్లి

# ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు







కూకట్పల్లి, ఫిబ్రవరి 19, (నవభూమి ప్రతినిధి) : శేరిలింగంపల్లి నియోజకవర్గం బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు బుధవారం హైదర్ నగర్ డివిజన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పుట్టినరోజుని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిందం శ్రీకాంత్ పార్టీ నాయకులు, కార్యకర్తల తో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే బై ఎలక్షన్స్ లో బి.ఆర్.ఎస్ పార్టీ టికెట్ మీద గెలిచి వెన్నుపోటు పొడిచిన ఎం.ఎల్.ఏ అరికెపూడి గాంధీ నీ ఓడించి మాధవరం కృష్ణారావు నాయకత్వంలో నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ జెండాని ఎగరవేస్తామన్నారు. ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకుండా, పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాల్లో పాల్గొనకుండా, మౌనంగా ఉండడం సరైనది కాదన్నారు. ఇకనైనా తన వైఖరి మార్చుకొని ప్రజల్లోకి వచ్చి తను ఏ పార్టీలో ఉన్నాడు చెప్పాలని లేకపోతే రాబోయే రోజుల్లో రాజకీయ సన్యాసం తప్పదని సిందం శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకట్రావు, షేక్ షరీఫ్, రాము, షకీల్ పాషా, సాధ దానయ్య,అబ్దుల్ సత్తార్, హుస్సేన్, సాధ రాజు, సతీష్, షేక్ ఇమ్రాన్, రషీద్, నరేందర్ రెడ్డి, షాదుల్లా, రబ్బాని, టిల్లు. వెంకటేష్, రాంబాబు, సాజిత్ తదితరులు పాల్గొన్నారు

# మహాశివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక మహోత్సవం






హైదరాబాద్, ఫిబ్రవరి 19, నవభూమి ప్రతినిధి– మహాశివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక మహోత్సవం శ్రీ చాముండేశ్వరి అనుగ్రహ పీఠం ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమం గర్వంగా నిర్వహించబడునుంది ఈనెల 26వ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుండి మరుసటి రోజు తెల్లవారుజామున 6 గంటల వరకు కైతలాపూర్ గ్రౌండ్స్ కూకట్పల్లి నందు ఈ కార్యక్రమము నిర్వహిస్తున్నామని నిర్వాహకులు శ్రీశ్రీ కృష్ణ చాముండేశ్వరి మహర్షి చెప్పారు బుధవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాగరణ మహోత్సవ కార్యక్రమాన్ని మహాదేవ శివరాత్రి సందర్భంగా 26వ తేదీన కైతలాపూర్ గ్రౌండ్స్ లో కూకట్పల్లి నందు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు మహాశివరాత్రి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ జి వెంకటేశ్వర్ రాజు మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర విశేష సంపదయ విభాగం ప్రముఖ డాక్టర్ తాడివాక రమేష్ నాయుడు మత్తు పవన్ కుమార్ శర్మ రాజేష్ తరపు సుందర్ ఈ కార్యక్రమం పాల్గొంటున్నారని వెంకటేశ్వరరావు చెప్పారు. పంచ పంచాక్షర మంత్రం జప జాగరణ శివ తాత్రాన్ని అనుభవించే పవిత్రమైన మహా రుద్రాభిషేకం పేద పారాయణం విషయ పూజ జపం అభిషేకాలు స్వామీజీల ప్రవచనాలు ఆధ్యాత్మిక మార్గదర్శనం భక్తి సంగీత విభావరి భజన కీర్తనలు సంగీత నృత్య ప్రదర్శనలు ప్రముఖ సంఘ ప్రసంగీకులు శివమత్య సందేశం ప్రసాద్ వితరణ సామూహిక భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కోదండ రామస్వామి ఆంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

నవభూమి



## నేడు ఉదయం 10 గంటలకు హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో కళాకారుల సమావేశం



**హైదరాబాద్, ఫిబ్రవరి 19, నవభూమి ప్రతినిధి-** గురువారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినాము కావున దయచేసి 33 జిల్లాల నిరుద్యోగ కళాకారుల యొక్క ప్రతినిధులుగా ఇన్చార్జులు అందరూ రావాలని భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక పై అభిప్రాయాలు ఆలోచనలు సూచనలు సందేహాలను పంచుకొని ఉద్యోగాల ప్రక్రియ వేగవంతం చేయడానికి మీ సలహాలు సూచనల ద్వారా మన రాష్ట్ర కమిటీ పెద్దల అభిప్రాయాలు సేకరణలతో ముందుకు వెళ్లడానికి రావాల్సిందిగా ప్రతి ఒక్కరిని కోరుతున్నాము. దయచేసి అందరూ తప్పక పాల్గొనగలరని కోరుకుంటున్నాను నిరుద్యో కళాకారుడు గ్రేటర్ హైదరాబాద్ ఇంచార్జ్ జవ్వాజి ప్రవీణ్ కుమార్ కోరారు.

## వెంకటేశ్వర నగర్ కట్ట మైసమ్మ దేవాలయంలో కార్పొరేటర్ ప్రత్యేక పూజలు






**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 19, (నవభూమి ప్రతినిధి) :** కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదినం సందర్భంగా సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు ఆధ్వర్యంలో వివేకానంద నగర్ డివిజన్ వెంకటేశ్వర నగర్ కట్ట మైసమ్మ దేవాలయంలో స్థానిక కార్పోరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి వెంకటేశ్వర్ నగర్ 33 బ్లాక్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకి నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ఆరాధ్య దైవం రాజ్యసభసభ్యులు ఆర్ కృష్ణయ్యని కలిసిన బీసీ సంఘం నేత ముప్పు బిక్షపతి



**ఖైరతాబాద్ ఫిబ్రవరి 19( నవభూమి ప్రతినిధి)-** బీసీ లా ఆరాధ్య దైవం రాజ్యసభసభ్యులు ఆర్ కృష్ణయ్య ని కలిసిన బీసీ సంఘం నేత ముప్పు బిక్షపతి

## చత్రపతి శివాజీ ప్రజలకు ఎనలేని సేవలందించి ఆదర్శ పరిపాలకుడు

- కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి
- హౌసింగ్ బోర్డ్ కాలనీలో చత్రపతి శివాజీ సద్భావన యాత్ర
- చత్రపతి శివాజీ అందరి నాయకుడు





**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 19, (నవభూమి ప్రతినిధి) :** చత్రపతి శివాజీ ప్రజలకు ఎనలేని సేవలందించి ఆదర్శ పరిపాలకుడిగా సత్ప్రవర్తనతో పరిపాలన అందించారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. బుధవారం చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా హౌసింగ్ బోర్డ్ కాలనీలోని రమ్య గ్రౌండ్ నుండి రోడ్ నెంబర్ 1 లో కెపిహెచ్బీ కల్చరల్ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ సద్భావన యాత్రకు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయడం, తాను చేస్తున్న పనిపట్ల అంకితభావం, మచ్చలేని వ్యక్తిత్వం ఆయన అనుచరులకు, ప్రజలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. సుధీర్యద్ధ కాలంలో లెక్కలేనన్ని యుద్ధాలు చేసినా ఎన్నడూ పవిత్ర స్థలాలను ధ్వంసం చేయలేదన్నారు. సుదీర్ఘ కాలం యుద్ధంలో ఓడిపోయిన శత్రువుల రాజ్యంలో ఉన్న యుద్ధం చేయలేని వారికి, స్త్రీలకు, పసివారికి సహాయం చేసిన గొప్ప నాయకుడు అన్నారు. లౌకిక పాలకుడు, శివాజీ అన్ని మతాలకు అనుకూలంగా ఉండి, అన్ని మతాల ప్రజలను బాగా చూసుకునేవాడు. చత్రపతి శివాజీ అందరి నాయకుడని బిజెపి నేతలు మాత్రం శివాజీ తమ నేత అని ప్రచారం చేసుకోవడం వారి స్వార్థానికి నిలువెత్తు సాక్ష్యం అన్నారు. ముస్లింలకు వ్యతిరేకంగా అనేక తిరుగుబాట్లు చేసినప్పటికీ ఆయన పాలనలో ముస్లింలు తగిన విదంగా గౌరవించబడ్డారన్నారు. అనేక మసీద్ లు నిర్మించిన హిందూ పాలకుడు. మనువాదం అమలులో లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల మైకల్, రాజేష్ గౌడ్, లక్ష్మి, అశోక్ ముదిరాజ్, కిట్టు, రాజు, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, బాబురావు, రామ కృష్ణారెడ్డి, సుభాష్, శివాజీ స్టాచ్ సభ్యులు రాజ్ కుమార్ జాదవ్, సురేష్ జాదవ్, భారీ సంఖ్యలో యువకులు యువతులు చత్రపతి శివాజీ అభిమానులు ఎన్సీసీ సభ్యులు పాల్గొన్నారు.

## కుంట్లూర్ రోడ్‌లో ఘనంగా నివేదిత తాటి బెల్లం హోటల్ ప్రారంభం





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కుంట్లూరు రోడ్డు రిలయన్స్ స్మార్ట్ పాయింట్ ఎదురుగా బుధవారం నివేదిత ఎంటర్ప్రైజెస్ తిరునల్ వెల్లి తాటి బెల్లం కాఫీ టీ హోటల్ ను హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామా ప్రభాకర్ రెడ్డి,అమరాన్ బ్యాటరీస్ సంస్థ నిర్వాహకులు దీపక్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి నివేదిత ఎంటర్ప్రైజెస్ ను నిర్వాహకులు అరూరు వెంకటేష్, దొమ్మాటి అనిల్ కుమార్, పగిళ్ళ మహేష్ లతో కలసి ఘనంగా ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ వెంకటేష్ అనిల్ మహేష్ లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నేటి యువత ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధిని కల్పించుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తమ వద్ద అన్ని వాహనాలకు నాణ్యతతో కూడిన అమరాన్ బ్యాటరీస్ ఇన్వెర్టర్స్ తక్కువ ధరల కు అందుబాటులో ఉంటాయని,తిరునెలవేలి ప్రత్యేకత అయిన తాటి బెల్లం టీ, కాఫీ లభిస్తుందని, ఇది ఆరోగ్యానికి మేలు చేస్తుందని తెలిపారు. తాటి బెల్లంతో చేసిన టీ, కాఫీ ఆరోగ్యానికి చాలా మంచిగా పేరు పొందాయని ఇవి సాధారణ చక్కెరకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా ఉపయోగపడతాయన్నారు.ఆరోగ్యకరమైన మిఠాస తాటి బెల్లం సహజమైన చక్కెరయిన సుక్రోస్, గ్లూకోజ్, ఫ్రుక్టోస్ ను కలిగి ఉంటుంది, ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది.జీర్ణ వ్యవస్థకు మేలు తాటి బెల్లం జీర్ణక్రియను మెరుగుపరిచే గుణాలు కలిగి ఉంది. అజీర్ణ సమస్యలతో బాధపడే వారికి ఇది ఉపశమనం కలిగిస్తుందని ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దొమ్మాటి సునీత గోపాల్ బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి, శుభోదయ కాలనీ అధ్యక్షుడు ఇట్టగోని నరసింహ,మాజీ అధ్యక్షుడు సారా.శ్రీనివాస్ గౌడ్,పుట్ట శ్రీరాములు,గడ్డం సత్యనారాయణ,ఈసం శంకర్,నరేష్,బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

**కొత్తగూడెం ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం లక్ష్మీదేవి పల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పాఠశాలలోని పదవ తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృషి,పట్టుదల క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏం చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు.తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టు కుని తమ పిల్లలు బాగా చదవాలని పాఠశాలలకు పంపు తుంటారని విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా బాగా చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలన్నారు. భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏ గ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివే విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. పరీక్షలకు కొన్ని రోజుల సమయం ఉన్నందున సమయాన్ని వృధా చేయకుండా చదవాలన్నారు. పరీక్ష సమయంలో ఒత్తిడికి గురి కాకుండా ఏదైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులు అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు ప్రతి ఒక్క విద్యార్థి మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 100% ఉత్తీర్ణత కు కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం తొమ్మిదవ తరగతి గదిలో విద్యార్థులతో మమేకమై వారికి మెనూ ప్రకారం భోజనం అందుతుందా, ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారు అని ఆరా తీశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టం ఎఫ్ ఆర్ ఎస్ లో హాజరును ఎలా నమోదు చేస్తున్నారు

# నాకు న్యాయం చేయాలి

## సూర్యాపేట జిల్లా శ్రీరామ్ నగర్‌కు చెందిన అనుములపూరి పుష్పలత రాష్ట్ర ముఖ్యమంత్రికు విజ్ఞప్తి




**హైదరాబాద్, ఫిబ్రవరి 19, నవభూమి ప్రతినిధి-** తనకు న్యాయం చేయాలంటూ సూర్యాపేట జిల్లా శ్రీరామ్ నగర్ కు చెందిన అనుములపూరి పుష్పలత రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు బుధవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తనకు సంబంధించిన సూర్యపేట అంబేద్కర్ కాలనీ వార్డు నెంబర్ 9 భూమి సర్వే నెంబర్ 321 /ఈ 345 ప్లాట్ సుమారు 3 కోట్లు విలువ చేస్తుందని, ఈ ప్లాటును కబ్జా చేయడానికి బానోతు వేణు కుమార్ స్థానిక సీఐ రాజశేఖర్ తను వేధిస్తున్నారని ఆమె తెలిపారు. ఈ సమస్య గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, రాష్ట్ర డిజిపి కి ఫిర్యాదు చేయడం జరిగిందని పుష్పలత తెలిపారు తన అమ్మ చనిపోయిన తర్వాత చాలా ఇబ్బందులు పడవలసి వస్తుందని తనకు నాన్న ఉన్నప్పుడు మంచిగా చూసుకునేవారని తల్లిదండ్రులు కోల్పోయిన తర్వాత మానవ దృక్పథంతో ముఖ్యమంత్రి ఆలోచించి తన ప్లాటును కబ్జాదారుల నుంచి కాపాడి న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు తను వేధిస్తున్న అధికారులపై చట్టపరంగాచర్యలు తీసుకోవాలని ఆమె కోరారు

# లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరలో మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**హైదరాబాద్, ఫిబ్రవరి 19, నవభూమి ప్రతినిధి-** ఐదు రోజులపాటు జరిగే తెలంగాణ రాష్ట్రలో రెండవ అతిపెద్ద జాతరకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి స్వాగతం పలికి అనంతరం తెలంగాణ రాష్ట్రలో రెండవ అతిపెద్ద జాతర దూరజ్ పల్లి లింగమంతుల స్వామి పెద్దగట్టు (గొల్లగట్టు)లి జాతర లో పాల్గొని శ్రీ లింగమంతుల స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని మనసారా కోరుకున్న లితెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి లితెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, టిపిసిసిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రీ పటేల్ రమేష్ రెడ్డిలి తో పాటు లిఎమ్మెల్యేలులి మరియు వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు ...!!

## ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించండి,

# ముఖ్యమంత్రిని కోరిన టీఎన్జీవోలు



**ఖైరతాబాద్ ఫిబ్రవరి 19 (నవభూమి ప్రతినిధి)–** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు పెండింగ్ బిల్లులు రాకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అట్లనే పిఆర్సి,పెండింగ్ డీఏలు, సిపిఎస్ రద్దు, కొత్త జిల్లాల లో అదనపు క్యాడర్స్, ఉద్యోగుల హెల్త్ కార్డ్స్ తదితర అంశాల పట్ల ప్రభుత్వం వెంటనే ఆలోచించి పరిష్కరించాలని ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ని టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ మారం జగదీశ్వర్ , ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. హుస్సేనీ ముజీబ్ , అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ తదితరులు ముఖ్యమంత్రి ని కలిసిన వారిలో ఉండి ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై సుదీర్ఘంగా చర్చ జరుగగా టీఎన్జీవో సంఘం ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి వినతిపత్రం రూపంలో ఇవ్వడమే కాకుండా అంశాల వారీగా మాట్లాడడం జరిగింది దానికి ప్రతిస్పందనగా గౌరవ ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఉద్యోగుల పెండ్లి ప్రభుత్వం గా ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తప్పకుండా అన్ని సమస్యలను పరిష్కరిస్తుందని ఎవరు ఆందోళనకు గురి కావడం వొద్దని, ఉద్యోగుల పెండింగ్ బిల్లులు చెల్లించడానికి ఇప్పుడున్న పరిమితిని పెంచి రాబోయే రెండు మూడు నెలల్లో పెండింగ్ బిల్లులు లేకుండా చేస్తామని అట్లాగే పెండింగ్ డీఏలు గాని నూతన వేతన సవరణ గాని ఉద్యోగుల ఆరోగ్య పథకం గాని కాంట్రిబ్యూటర్ పెన్షన్ విధానాన్ని ర ద్దుగాని, గచ్చిబౌలి ఇండ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ఇతర అన్ని సమస్యలను రాబోయే బడ్జెట్ సమావేశాల్లో దానికి బడ్జెట్ కేటాయించి ఉద్యోగ సంఘాలతో చర్చించి పరిష్కరిస్తామని తెలియజేయడం ఆనందాన్ని కలిగించందని టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి తెలియజేశారు మారం జగదీశ్వర్ అధ్యక్షులులిఎస్. ఎం.హుస్సేన్ ముజీబ్ ప్రధాన కార్యదర్శి



# నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించాలి

- జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను కలిసిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్
- సుమారు గంటకు పైగా నియోజకవర్గ సమస్యలపై ఇరువురు చర్చ
- జాతీయ రహదారితో, స్థానిక రహదారులపై రోజు ఉదయం సాయంత్రం వేళ ఏర్పడే రద్దీ, ట్రాఫిక్ సమస్యల దృష్టి
- చెరువులు, కుంటల్లో దోమలు వ్యాప్తి పై చర్యలు
- మోడల్ రైతు బజార్లు టిఆర్ఎస్ నాయకుల కబంధ హస్తాల్లో నుండి విడిపించాలని సూచన
- కెపిహెచ్‌బిలో నిర్మించాల్సిన వంద పడకల ఆసుపత్రి, మూసాపేట వై జంక్షన్ ఫ్లైఓవర్ బ్రిడ్జి, రహదారుల విస్తరణ కోసం కృషి





**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 19, (నవభూమి ప్రతినిధి) :** కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ బుధవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ ఛౌహాన్ ను ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సుమారు గంటకు పైగా ఇరువురు చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారితో పాటు స్థానిక రహదారుల పైన ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళ ఏర్పడే రద్దీ, ట్రాఫిక్ సమస్యలు, మురికి నీటిపారుదల పరిసర ప్రాంతాలు చెరువులు, కుంటల్లో దోమలు విపరీతంగా వ్యాపిస్తున్నాయని వాటి కట్టడికి తీసుకోవాలని చర్యలను వెంటనే చేపట్టాలని కోరారు. గత ప్రభుత్వం హయాం లో సర్దార్ పటేల్ నగర్ హస్మత్ పేట లో ఏర్పాటు చేసిన మోడల్ రైతు బజార్లు నేటికీ కూడా టిఆర్ఎస్ నాయకుల కబంధ హస్తాల్లో ఇరుక్కుపోయాయని వాటిని విడిపించాలని సూచించారు. కెపి హెచ్ బి లో కట్టాల్సిన వంద పడకల ఆసుపత్రి, మూసాపేట వై జంక్షన్ లో నిర్మించాల్సిన ఫ్లైఓవర్ బ్రిడ్జి, రహదారుల విస్తరణ వీధి దీపాల ఏర్పాటు త్రాగునీరు సమస్యలతో పాటు నియోజకవర్గంలో భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు వాటికి నిధుల విడుదల వంటి అంశాలపై రమేష్ జోనల్ కమిషనర్ తో కూలంకషంగా చర్చించారు. మలేషియా టౌన్షిప్ లోని సీనియర్ సిటిజన్స్ ను పక్కనే గల పార్కులో వాకింగ్ కు సైతం అనుమతించడం లేదన్న టౌన్షిప్ అసోసియేషన్ సభ్యుల ఫిర్యాదు పై జోనల్ కమిషనర్ స్పందించారు. పలు సమస్యలపై వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కమిషనర్ హామీ ఇచ్చారు.

# హక్కుల సాధనకై పోరాటం చేద్దాం: రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముప్పు బిక్షపతి



**ఖైరతాబాద్ ఫిబ్రవరి 18 (నవభూమి ప్రతినిధి)-** ఈరోజు రజక సంక్షేమ సంఘం సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు ముప్పు బిక్షపతి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకులు అందరూ ఐక్యంతో ఉండాలని మన హక్కులు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గౌతంనగర్‌లో ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు : పాల్గొన్న కార్పొరేటర్ శ్రవణ్



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్ లో ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ 365 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ బి శ్రావణ్ పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వి రాంబాబు, అమర్, బలరాం, వెంకట్ యాదవ్ , బాలసుబ్రమణ్యం, సోమసి శ్రీనివాస్, బక్క నాగరాజ్, సాయిబాబా, పద్మ, నర్సింహా చారీ, రవి తదితరులు పాల్గొన్నారు.

# పుల్ల రూప్సన్‌కు నివాళులర్పించిన గొట్టిముక్కల వెంకటేశ్వరరావు

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 19 , (నవభూమి ప్రతినిధి) :** ఇటీవల అకాల మరణం పొందిన పుల్ల రూప్సన్ దశదిన కర్మ సందర్భంగా వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో ఎల్ఐజీ గ్రౌండ్‌లో నిర్వహించిన సంతాప సభ,అన్నదాన



కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు గొట్టి ముక్కల వెంకటేశ్వర రావు పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిత్రుడి అకాల మరణం తనను ఎంతో బాధించిందని అన్నారు వారి ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.



# నమ్మిన ధర్మాన్ని పాటిస్తు ఇతర మతాల పట్ల లౌకికతత్వాన్ని చాటిన మహారాజు చత్రపతి శివాజీ

■ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ -ఫిబ్రవరి 19:(నవభూమి ప్రతినిధి)** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో నిర్వహించిన చత్రపతి శివాజీ 395వ జయంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ముఖ్యఅతిథిగా హాజరై చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. తాను నమ్మిన ధర్మాన్ని ప్రేమిస్తూనే ఇతర మతాల పట్ల లౌకిక తత్వాన్ని చాటుతూ మొగలులపై వీర పరాక్రమాన్ని చాటిన గొప్ప పరాక్రమవంతుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. జయదర్శిని ఎన్క్లేవ్ నందుకొంపల్లి మున్సిపాలిటీ పరిధి జయదర్శిని ఎంక్లేవ్ నందు నిర్వహించిన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై



చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొండల్ రావు, ఉపాధ్యక్షులు ఏ. ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి మహేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి చిన్నారెడ్డి, కోశాధికారి కృష్ణ కిషోర్, ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.పోచమ్మ గడ్డ వద్ద. పోచమ్మ గడ్డ వద్ద నిర్వహించిన చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో శివాజీ సేన సభ్యులు విష్ణు, శివ, గోపి మైలర్, సాంబ, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు సువర్ణ కృష్ణసాగర్, జంధా మంజుల కుమార్, నాయకులు లక్ష్మణ్ గౌడ్, సన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే పట్టభద్రులు ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని ఆశీర్వదించాలి

■ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 19, (నవభూమి ప్రతినిధి) :** పట్టభద్రులు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని ఆశీర్వదించాలని కోఆర్డినేటర్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. 27 న జరగనున్న మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ అధినేత డా. వూట్కూరి నరేందర్ రెడ్డికి పట్ట భద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటును వేసి భారీ మెజారిటీతో నరేందర్ రెడ్డిని గెలిపించాలని పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా లోని స్థానిక సత్య కన్వెన్షన్, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లతో ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిధులుగా ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్



కుమార్ గౌడ్, రాష్ట్ర బీసీ, ఎస్సి, ఎస్టి, మైనార్టీ శాఖ ప్రభుత్వ ప్రధాన సహదారు షబ్బీర్ ఆలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జుక్కల్ శాసన సభ్యులు తోట లక్ష్మి కాంతారావు, ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ అధినేత డా. వి. నరేందర్ రెడ్డి, కోఆర్డినేటర్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 50 వేలకు పైగా ఉద్యోగాలను యువతకు ఇప్పించిందని, అన్ని వర్గాలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ లోనే సముచిత న్యాయం జరుగుతుందని అన్నారు. సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుటుందని అన్నారు. మునుపెన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రాష్టం ఎంతో అభివృద్ధి చెందబోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టభద్రులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కిష్టారం బాధితులను సింగరేణి యాజమాన్యం ఆదుకోవాలి

**సత్తుపల్లి నవభూమి ఫిబ్రవరి 19:** సత్తుపల్లి సింగరేణి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కూల్ హేండిలింగ్ ప్లాంట్,కూల్ స్క్రీనింగ్ ప్లాంట్ తీవ్రమైన వాయు కాలుష్యం వెదజల్లుతోందని బిజెపి నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో బాధితులను కలుసుకొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం న్యాయం చేయకపోతే బాధితులు తరపున నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ను ఆశ్రయిస్తానన్నారు. సైలో బంకర్ పుణ్యమా అని కిష్టారం,లంకపల్లి, జలగం నగర్,రేజర్ల,ఎన్టీఆర్ కాలనీ,వెంగళరావు నగర్ కాలనీ,చౌడారం ప్రాంతాల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ఈ ప్లాంట్ నుంచి బయటికి వచ్చే ధూళి దుమ్ము కాలుష్యం వలన అక్కడి ప్రజలు శ్వాస కోశ సమస్యలతో పాటు చర్మవ్యాధులతో అవస్థలు పడుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటివరకు అనారోగ్య పాలై సుమారు 25 మంది వరకు ప్రాణాలు కోల్పోయారన్నారు. గత పది రోజులుగా నిరసన కార్యక్రమం చేపట్టినప్పటికీ బాధితుల వేదన ఎవరూ గుర్తించడం లేదన్నారు. భారతీయ జనతా పార్టీ నిరసన శిబిరానికి వెళ్లి ఆ గ్రామ ప్రజలకు మద్దతు తెలపారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్ మాట్లాడుతూ కిష్టారం గ్రామ ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ద్వారా సురక్షిత ప్రాంతంలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరసన శిబిరంలో ఉన్న బాధితుల రోదన వింటుంటే కడుపు తరుక్కుపోతుందన్నారు. చాలామందికి కిడ్నీలు పాడయ్యాయన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ విభాగంలో ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ 2025లో సత్తాచాటిన చిన్నారి తేజశ్రీ , ఖుషీ శర్మలను అభినందించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద





**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 19:(నవభూమి ప్రతినిధి)** జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్షల్ ఆర్ట్స్ విభాగం నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన బ్రిలియంట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ స్టూడెంట్ చిన్నారి తేజశ్రీ ఖుషీ శర్మ" లు ఇటీవల బిర్లా ప్లానిటోరియం నందు కేశవ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో "ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ 2025" అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఈరోజు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో "ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ 2025" అవార్డు గ్రహీత చిన్నారి తేజశ్రీ, ఖుషీ శర్మలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ చిన్నారి తేజశ్రీ ని అభినందిస్తూ రానున్న రోజుల్లో ఉత్తమ ప్రతిభతో మరిన్ని అవార్డులు సాధించి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు మంచి పేరును తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు దేవేందర్ గౌడ్, కుత్బుల్లాపూర్ కేబుల్ టీవీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ ప్రెసిడెంట్ టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మెంబర్, తెలంగాణ జర్నలిస్ట్ దుర్గారావు, టి యుడబ్ల్యూజే, ఐజేయు ప్రెస్ క్లబ్ మెంబర్, విజన్ ఆంధ్ర జర్నలిస్ట్ నాగబాబు తదితరులు పాల్గొన్నారు

## శివాజీ ఆశయ సాధన కై కృషిచేయాలి: బిజెపి నాయకులు శ్యామ్ రావు

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 19:(నవభూమి ప్రతినిధి)** శ్రీ చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఈరోజు బహుదూర్ పల్లి గ్రామంలో చత్రపతి శివాజీకి విగ్రహానికి పూలమాల చేసి నివాళ్లులు ఆర్పించిన రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు శ్యామ్ రావు ఈ కార్యక్రమంలో మునిసిపల్ న్సిపాలిటీ జనరల్ సెక్రెటరీ ఏ శ్రీనివాస్ యాదవ్ హ శివాజీ యూత్ అధ్యక్షులు కే ప్రభాకర్ ఎస్ రాజు ఎస్ సుధాకర్ ఎస్ శ్రీనివాస్ ఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు





## చిన్న దామోదర చెరువును పరిశీలించిన ఇరిగేషన్ డిఇ ఉదయ భాస్కర్, ఏఇ స్వప్న







**కుత్బుల్లాపూర్ -ఫిబ్రవరి 19:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ గ్రామ పరిధిలోని చిన్న దామర చెరువుని పరిశీలించిన ఇరిగేషన్ డిప్యూటీ ఇంజినీర్ ఉదయ్ భాస్కర్ , అసిస్టెంట్ ఇంజినీర్ స్వప్న చిన్న దామర చెరువు అలుగునీ యధావిధిగా పునరుదించాలని ముదిరాజ్ సంఘం సభ్యులకు ఆదేశించారు ప్రతిపాదనలను పంపించిచెరువు లోకి మురుగు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు కావాలి గణేష్ మాజీ కౌన్సిలర్ అమరం గోపాల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ బండారి మహేష్ మాజీ వార్డు సభ్యుడు పిట్లా సత్యనారాయణ ముదిరాజ్ మరియు ముదిరాజ్ సంఘం సభ్యులు ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ -ఫిబ్రవరి 19:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని శ్రీరామ్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూఛత్రపతి మహారాజ్ వీరత్వనికి ప్రతీక అన్నారు.అతని ధైర్యసాహసాలు మన అందరికీ ఆదర్శం అన్నారు. ఎత్తుకు పైఎత్తు వేసే అపర చాణక్యుడు శివాజీ మహారాజ్ అన్నారు. యువతరంలో యువత ఛత్రపతి శివాజీ మహారాజ్నుఆదర్శంగాతీసుకోవాలన్నారు..ఈ కార్యక్రమంలో బుచ్చి రెడ్డి,శివకుమార్ గౌడ్,గుమస్త మధుసూదన్,అశోక్, రషీద్ బేగ్, పులి రాజు,రాజు యాదవ్, గణేష్, మురళి క్రిష్ణ, లాల్ మహమ్మద్ భాస్కర్, కృష్ణ యాదవ్,నరేష్ గౌడ్,సుజిత్ రెడ్డి, అఖిల్,సంతోష్ యాదవ్, నరేందర్, ఈగ ఆంజనేయులు, కొండయ్య, కాలనీవాసులతో పాటు తదితరులు పాల్గొన్నారు



## అక్రమగోడ నిర్మాణాన్ని తొలగించే అధికారి లేరా!

### అక్రమగోడ నిర్మాణానికి చేతులు కలిపి ఆనంద పడుతున్నది ఎవరు

### ఆ కాలనీవాసులు గోడు ఎవరికి పట్టదా?

### నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న సంబంధిత అధికారులు



**బూర్గంపాడు ఫిబ్రవరి 19 నవభూమి:** బూర్గంపాడు మండల పరిధిలో మొరంపల్లిబంజర్ లో ఓ ఇంటి యజమాని ప్రహరీగోడ అక్రమ నిర్మాణం చేస్తూ సిసి రోడ్డుకు ఆనుకొని డ్రైనేజీ స్థలాన్ని కూనీ చేస్తూ అధికారులకు గ్రామ పెద్దలకు సవాలు విసురుతూ ఈ కాలనీకి నేనే రాజు, నేనే మంత్రి అంటూ వ్యాఖ్యానించడం హాస్యస్పదం. కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం ఎలమందల సత్యం వారి కుమారులు డ్రైనేజి స్థలంలో అక్రమగోడ నిర్మిస్తూ ఇటు అధికారులను, అటుగ్రామ పెద్దలను లెక్కచేయకుండా మీకు దిక్కున్నకాడ చెప్పుకోండి అంటూ సవాలు విసురుతున్నట్టు సమాచారం. కాలనీవాసులు సంబంధిత అధికారులను సంప్రదించగా సంబంధిత అధికారులు ఆ యజమానికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నట్టు సమాచారం. డ్రైనేజీ మురికినీరు, డ్రైనేజీ కాలువలో కలవకుండా అడ్డుగా ప్రహరి గోడ నిర్మించడంతో ఆమురికి నీరు మిషన్ భగీరథ పైపుల్లో చేరి త్రాగునీరు కలుషితం కావడంతో ఆ నీరు తాగిన వారికి అనారోగ్య సమస్యలు వ్యాపిస్తున్నట్టు తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు చోద్యం చూడటం ఆపి ఆ అక్రమగోడ నిర్మాణాన్ని తొలగించవలసిందిగా కాలనీవాసులు ఈ సందర్భంగా కోరుతున్నారు.

## నూతన సిఎస్ఐ చర్చిల నిర్మాణానికి శంకుస్థాపన



**చర్ల ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని కలివేరు గ్రామంలో సీఎస్ఐ పౌలు చర్చి నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన డోర్నకల్ అధ్యక్ష మండలం బిషప్ రైట్ రెవరెండ్ డాక్టర్ కె. పద్మారావు తండ్రి, తేగడ గ్రామంలో నూతనంగా నిర్మించిన సిఎస్ ఐ జోషఫ్ చర్చిని ప్రారంభించారు. లింగాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీఎస్ఐ కల్వరి చర్చిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చర్ల పాస్ట్రేట్ కమిటీ చైర్మన్ రెవరెండ్ ఎల్. జెర్మియా, తేగడ, చర్ల ఫాస్ట్రేట్ కమిటీ కార్యదర్శులు టి. అజయ్, ప్రభుదాస్, కోశాధికారులు, దొడ్డా. జేమ్స్ స్టోన్, నిట్ట రాజు తదితరులు పాల్గొన్నారు

## భద్రాచలంలో చైన్ స్నాచింగ్

**భద్రాచలం ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** స్థానిక మహిళ మెడలో గొలుసును గుర్తు తెలియని దండలు లాక్కుని వెళ్లిన సంఘటన భద్రాచలం పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాచలం పట్టణం ఇందిరా మార్కెట్ రోడ్ లో గల కిరణా దుకాణంలో వాటర్ బాటిల్ కొనడానికి వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు షాపు యజమానురాలు మెడలో సుమారు 7 తులాల బంగారం పోలీసులు లాక్కొని పరారయ్యారు. బాధితులు వెంటనే 100కు డయల్ తెలియజేయడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ జరుగుతున్నట్లు సమాచారం. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది

## జగద్గిరిగుట్ట శివాజీసేన ర్యాలీలో కాషాయవీరులు





**నవభూమి/ కుత్బుల్లాపూర్-** చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా జగద్గిరిగుట్ట లో కాషాయ వీరులు ర్యాలీ నిర్వహించారు ఆకులు సతీష్ టీమ్ భారీ ర్యాలీ నిర్వహించారు.

## సర్వే నెంబర్ 454 ప్రభుత్వ భూమి

### బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు







**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 19: (నవభూమి ప్రతినిధి),** దుండిగల్లోని 454 ప్రభుత్వ భూమిలో ఓ జాతీయ పార్టీ నాయకుడు అక్రమ గెస్ట్ హౌస్ నిర్మాణంపై పలుమార్లు ఫిర్యాదు చేయగా, మొన్న ఆక్రమణదారుడు బెదిరింపులపై మళ్ళీ అధికారులకు మా ఫిర్యాదు మేరకు ఈరోజు రెవెన్యూ అధికారులు గెస్ట్ హౌస్ నందు ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేశారు, ఇప్పటికైనా అసలు కబ్జాదారులు ఎవరు ప్రజల గ్రహించాలని ఆకుల సతీష్ పేర్కొన్నారు

## కోలన హన్మంత్ రెడ్డిని ముఖ్య అతిథులుగా పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేసిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి పున :ప్రతిష్ఠ ఆలయ కమిటీ సభ్యులు

**కుత్బుల్లాపూర్-ఫిబ్రవరి 19:(నవభూమి ప్రతినిధి)-** కోసం నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం లోని లెనిన్ నగర్ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి పున :ప్రతిష్ఠ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి గారిని ముఖ్య అతిథులుగా పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రవీందర్, రామ్ రెడ్డి, రాజి రెడ్డి, కుమార్, రామ్ నర్సయ్య , సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, 126 డివిజన్ అధ్యక్షులు గణేష్ పాల్గొన్నారు



## హెల్ప్ ఫర్ సైబర్ బాధితుల ఫౌండేషన్ వారి సేవలు అమోఘం

■ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 19, (నవభూమి ప్రతినిధి) :** హెల్ప్ ఫర్ సైబర్ భాధితుల ఫౌండేషన్ వారి సేవలు అమోఘమని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని పీఎన్ఆర్ ఎంపోరి కాంప్లెక్స్ లో హెల్ప్ ఫర్ సైబర్ భాధితుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన తో పాటు బాలానగర్ ఎసీపీ హన్మంతరావు, జగద్గిరి గుట్ట సీఐ నర్సింహ, జీడిమెట్ల సీఐ మల్లేశం హెల్ప్ ఫర్ సైబర్ భాధితుల ఫౌండేషన్ చైర్మన్ పులి అరవింద్ కుమార్ లతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ లలో మోసపోయిన బాధితులకు సహాయం చేయడం, పోలీస్ డిపార్ట్మెంట్ కు సాంకేతిక సహాయ సహకారాలు అందించడం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.



సమాజ హితం ఫౌండేషన్ స్థాపించి ప్రజలకు ఎల్లవేళలో అందుబాటులో ఉంటూ వారికి కొండంత అండగా నిలవడం గొప్ప విషయం అని అన్నారు. ప్రజలందరు అప్రమత్తంగా ఉండలని సైబర్ క్రైమ్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండలన్నారు. మహిళల మిస్సింగ్ కేసులు 300, బాలికల మిస్సింగ్ కేసులు 129, మొబైల్ హ్యాకింగ్ కేసులు 652 పైగా కేసుల పరిష్కారంలో సంస్థ కీలక పాత్ర పోషించింది అని ఎంతో మంది అభాగ్యులకు అండగా నిలిచిందన్నారు. ఆన్ లైన్ లో డబ్బు పోగొట్టుకోవడం, లోన్ యాప్ లు, బ్యాంక్ లావాదేవీల మోసం, అనుమానిత లొకేషన్ ట్రేసింగ్, ఆన్ లైన్ యాప్ మోసాలు వంటి నేరాల లో సర్వం కోల్పోయిన వారికి, బాధితుల పక్షాన కొండతా అండగా నిలుస్తూ వారికి భరోసా ను ఇస్తున్న సంస్థ గొప్పదన్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండలని, మహిళలను వేధించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. సైబర్ నేరాల పైన ప్రజలలో విస్తృత అవగహన కల్పించాలని, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, తిరుపతి పాల్గొన్నారు

## 28న ప్రారంభం కానున్న ప్రచయ్ క్యాపిటల్ లిమిటెడ్ సెక్యూర్డ్ ఎన్‌డిసిల పబ్లిక్ ఇష్యూ

**ఖైరతాబాద్ ఫిబ్రవరి 19 (నవభూమి ప్రతినిధి)-** 18 ఫిబ్రవరి 2025: ఆర్ బీఐ నమోదిత నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ - ఇన్వెస్ట్‌మెంట్ అండ్ క్రెడిట్ కంపెనీ (. ఎన్ బి ఎఫ్ సి- ఐ సి సి) అయిన ప్రచయ్ క్యాపిటల్ లిమిటెడ్,రూ. 100 కోట్ల వరకు సేకరించడానికి దాని సెక్యూర్డ్, రేటెడ్, రిడీమబుల్ నాన్-కన్వర్టబుల్ డిబెంచర్ల . ఎన్ సి డిలు) పబ్లిక్ ఇష్యూను ప్రకటించింది. ఈ ఇష్యూ ఫిబ్రవరి 28, 2025న ప్రారంభమై మార్చి 13, 2025న ముగుస్తుంది. బి బి బి -/స్టేబుల్ .క్రిసిల్ -రేటెడ్ ఎన్ సి డి. లు పెట్టుబడిదారులకు నెలవారీ వడ్డీ చెల్లింపులతో సంవత్సరానికి 13% రాబడిని అందిస్తాయి, ఇది స్థిర-ఆదాయ పెట్టుబడి అవకాశంగా మారుతుంది. ఎన్ సి డిల ఇష్యూ నుండి వచ్చే ఆదాయం ప్రధానంగా పేర్కొన్న నిధి వినియోగానికి ఉపయోగించబడుతుంది. ఈ ఇష్యూ గురించి ప్రచయ్ క్యాపిటల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ గిరీష్ మురళీధర్ లఖోటియా మాట్లాడుతూ, "ఈ ఎన్ సి డి ఇష్యూ ప్రచయ్ క్యాపిటల్ విస్తరణ వ్యూహంలో కీలకమైన అడుగు. నిర్మాణాత్మక కార్పొరేట్ రుణాలు మరియు ప్రైవేట్ రుణ సాధనాలలో పెట్టుబడిపై మా దృష్టితో, బలమైన ఆర్థిక ప్రొఫైల్‌ను కొనసాగిస్తూనే మా పెట్టుబడిదారులకు బలమైన మరియు స్థిరమైన రాబడిని అందించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము.." అని అన్నారు. 2025 ఆర్థిక సంవత్సరం మొదటి




అర్ధభాగంలో, 607 వేర్వేరు ఇష్యూయర్లు కార్పొరేట్ బాండ్ మార్కెట్‌ను ఉపయోగించుకున్నారు, మొత్తం రూ. 5.11 లక్షల కోట్ల బాండ్లను జారీ చేశారు. 2025 ఆర్థిక సంవత్సరంలో, కార్పొరేట్ బాండ్ మార్కెట్ 200ం కొత్త ఇష్యూయర్లు ను చూసింది, ఇది డెట్ మార్కెట్‌లో పెరుగుతున్న విశ్వాసం మరియు భాగస్వామ్యం ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండా, %ూూ%-రేటెడ్ కార్పొరేట్ బాండ్లు 2025 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో 67% ఇష్యూ లతో బాండ్ మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయించాయి." అని ఆయన జోడించారు.

## దివంగత శాసనసభ్యులు జి సాయన్న సేవలు ఎన్నటికీ మర్చిపోలేనివి

■ బోయిన్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్



**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి , ఫిబ్రవరి 19 :** కంటోన్మెంట్ దిగవంత శాసనసభ్యులు జి సాయన్న సేవలను కంటోన్మెంట్ ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని బోయిన్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి ఎన్ శ్రీనివాస్ చెప్పారు. బుధవారం సాయన్న రెండవ వర్ధంతిని పుర స్కరించుకొని కంటోన్మెంట్ రెండో వార్డ్ లోని సిల్వర్ కాంపౌండ్ డబుల్ బెడ్ రూమ్ నివాస గృహాల వద్ద ఏర్పాటుచేసిన సాయన్న విగ్రహం వద్ద పూలమాలలతో అలంకరించి నివాళు లర్పించారు . ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సాయన్న సేవలను ప్రజలు ఎన్నటికీ మరచి పోలేరని ఆయన చెప్పారు. కంటోన్మెంట్ మల్కాజ్గిరి



అల్వాల్ కుకట్పల్లి , కాప్రా, జిహెచ్ఎంసి ప్రాంతాల్లో నియోజకవర్గంలోని ప్రజలకు ఈన లేని సేవలు అందించిన ఘనత ఆయనకు దక్కుతుందని చెప్పారు . పార్టీలకు అతీతంగా ప్రజాసేవయే పరమావధిగా పనిచేసిన నాయకుడు , బస్తీలు కాలనీలలో ప్రజలతో నేరుగా సంబంధాలు ఏర్పాటు చేసుకొని అన్నా అంటే నేనున్నానంటూ అభివృద్ధి సంక్షేమానికి కృషి చేసిన నాయకుడు సాయన్న అని చెప్పారు . ఆయన ఆకస్మిక మరణం కంటోన్మెంట్ ప్రజలకు తీరని లోటని తెలిపారు. కార్యక్రమంలో రెండోవాడు అధ్యక్షులు కుమార్ ముదిరాజ్ , ఐదో వార్డ్ అధ్యక్షులు కిరణ్ కుమార్ , బోయిన్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దేవులపల్లి శ్రీనివాస్ , శర్విన్ , శ్యామ్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు

## శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 19: (నవభూమి ప్రతినిధి)-** నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం శ్రీరామ్ నగర్ లో మధుసూదన్ . వారి మిత్రమండలి, 126 డివిజన్ జగద్గిరిగుట్టలో మహేష్ గౌడ్ , మరలింగ , పవన్ వారి మిత్రమండలి. ఏర్పాటు చేసినటువంటి శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొని పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది. అనంతరం పున్నారెడ్డి మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ మనందరికీ ఆదర్శనీయమని తెలియజేయడం జరిగినది.

## శివాజీ చిత్ర పటానికి పూలమాల వేసీ నివాళులు ఆర్పించిన బిజెపి నాయకులు భరత్‌సింహారెడ్డి



**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 19:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి రాఘవేంద్ర కాలనీ లో ఆర్య క్షత్రియ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి మహెూత్సవ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా విచ్చేసి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో ఆర్య క్షత్రియ అధ్యక్షులు రవీందర్ రావు,ప్రధాన కార్యదర్శి ఉమాపతి రావు,కాలనీ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి,డివిజన్అధ్యక్షులురాజు,బాలరాజు,చక్రి,కిషన్ రావు,మోహన్ రావు,చంద్ర రావు,వెంకటేశ్వర్ రావు,బల్వంత్ రావు,జగదీష్, దత్తు, భరద్వాజ్,శంకర్ రావు,దత్తు,ఈశ్వర్,శివ తదితరులు పాల్గొన్నారు

## ఛత్రపతి శివాజీ కన్నకలలను నిజం చేయాలి



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 19:(నవభూమి ప్రతినిధి)** గాజులరామారం పరిధిలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు మేడ్చల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ మల్లారెడ్డి బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో సాయి నేత నరేష్ గౌడ్ సునీల్ పటేల్ శివ పులి రాజు మహాదేవపురం ప్రసాద్ లక్ష్మణ్ శేఖర ప్రశాంత్ శివారెడ్డి విజయ్ రామారావు కార్తీక్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు

# యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

- ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి
- బొంగ్లూరులో రాచకొండ రుచులు రెస్టారెంట్ ప్రారంభం





**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19 (నవభూమి ప్రతినిధి):** యువత ఉద్యోగాన్వేషణలో సమయం వృధా చేయకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని టీపీసీసీ సభ్యులు ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ, ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగులూరు గేట్ వద్ద రాచకొండ రుచులు రెస్టారెంట్ ను ఆయన నిర్వాహకులు సందీప్ రెడ్డి, శశిధర్ రెడ్డి, అఖిల్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ యువత స్వయం కృషితో ఎదిగి పదిమందికి ఉపాధి కల్పించాలని అన్నారు. సొంత వ్యాపారంతో ఆర్థికంగా ఎదగడంతో పాటు ఉపాధి కల్పించి ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూతనివ్వవచ్చని చెప్పారు. ఈ ప్రాంతంలో రెస్టారెంట్ లు ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు నాణ్యమైన భోజనం అందించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. పల్లెదనం ఉట్టిపడేలా భోజన ప్రియులకు రుచికరమైన వంటకాలు అందించేందుకు రాచకొండ రుచులు పేరుతో రెస్టారెంట్ ప్రారంభించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు గౌని బాలరాజు గౌడ్, నవీన్ రెడ్డి, శ్రీనివాస్ చారి, ప్రదీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ శ్రీ బ్రహ్మ సుత్ర పార్వతీ సమేత రాజ రాజేశ్వరుడి

## 2వ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**మేడ్చల్- ఫిబ్రవరి 19:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ జిల్లా పరిధిలోని అత్వెల్లి గ్రామంలో శ్రీ శ్రీ బ్రహ్మసుత్ర పార్వతి సమేత రాజ రాజేశ్వరుడి దేవస్థానం నిర్మాణధర్మకర్త రొయ్యపల్లి సరిత-మల్లేశం గౌడ్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ రాజ రాజేశ్వరుడి 2వ వార్షికోత్సవంలోకుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పిఠాధిపతి శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య విద్యారణ్య భారతి మహాస్వామి గారి దీవెనలు పొందారు.. వేద పండితుల ఆశీర్వచనల మధ్య స్వామి వారి ఆశీస్సులు స్వీకరించారు..

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. శ్రీ బ్రహ్మసుత్ర పార్వతీ సమేత రాజరాజేశ్వరుడి వార్షికోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేవస్థాన నిర్మాణ ధర్మకర్త రొయ్యపల్లి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో చాలా మంచి గొప్ప దైవకార్యం ఏర్పాటు చేశారని కొనియాడారు..ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, నారెడ్డి కొండల్ రెడ్డి,విభూది యాదగిరి, రాఘవేందర్ గౌడ్, దేవరాజ్, చాపరాజు, శ్రవణ్ గుప్తా, రేగు రాజు, వరదారెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాల మల్లేష్, బుచ్చి రెడ్డి,శివకుమార్ గౌడ్, ప్రశాంత్ గౌడ్,జిమ్మి దేవేందర్,కృష్ణ యాదవ్,నరేష్ గౌడ్ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు..





# పౌరసరఫరాల శాఖ, నీటి పారుదల శాఖపై

## ఉన్నతాధి కారులతో ముఖ్యమంత్రి సమీక్ష

- హాజరైన మంత్రి ఎంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీఎం సలహాదారు వేం నరేందర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు





**హైదరాబాద్, ఫిబ్రవరి 19, నవభూమి ప్రతినిధి-** అర్హులందరికీ రేషన్ కార్డులు రాష్ట్రమంతటా కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన అర్జీలు, కుల గణనతో పాటు గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులు, మీ సేవా కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించే ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే పలుమార్లు దర ఖాస్తులకు అవకాశమిచ్చినప్పటికీ, మీ సేవా కేంద్రాల వద్ద రేషన్ కార్డులకు ఎందుకు రద్దీ ఉంటుందని సీఎం ఆరా తీశారు. దరఖాస్తు చేసిన కుటుంబాలే మళ్లీ మళ్లీ చేస్తున్నాయని, అందుకే రద్దీ ఉంటుందని అధికారులు వివరణ ఇచ్చారు, వెంటనే కార్డులు జారీ చేస్తే ఈ పరిస్థితి తలెత్తేది కాదని ఆలస్యం చేయకుండా వెంటనే కొత్త కార్డులు జారీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే కార్డుల కోసం దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాల్లో ముందుగా కార్డులను జారీ చేయాలని చెప్పారు. కోడ్ ముగిసిన తర్వాత అన్ని జిల్లాల్లో కొత్త కార్డులు ఇవ్వాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి పౌర సరఫరాల విభాగం తయారు చేసిన పలు డిజైన్లను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పరిశీలించారు

## ఘనంగా మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్: 359వ జయంతి వేడుకల్లో వివేక





**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 19:(నవభూమి ప్రతినిధి)-** జీడిమెట్ల డివిజన్ హెచ్ఎఎల్ ఏరోనాటికల్ కాలనీ శివాజీ సర్కిల్ వద్ద "మరాఠా యోధుడు చత్రపతి శివాజీ" 359వ జయంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గెరిల్లా సైన్యంతో శత్రువుల ఊహలకు అందని విధంగా యుద్ధ నైపుణ్యాలను ప్రదర్శించి మొగల్ పాలకులను ఓడించి, ప్రత్యర్థులే శివాజీ మహారాజును ఛత్రపతిగా కీర్తించేలా మరాట్వాడా సామ్రాజ్యాన్ని విస్తరించి, నమ్ముకున్న వారికి వెన్నుగా నిలిచిన గొప్ప చక్రవర్తి శివాజీ మహారాజ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంటా సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, యేసు, గుమ్మడి మధుసూదన్ రాజు, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఆటో బలరాం, నదీమ్ రాయ్, కాలే గణేష్, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, మహిళా నాయకురాలు శ్రీదేవి రెడ్డి పాల్గొన్నారు

## ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలో పాల్గొని పూలమాల వేసి నివాళులు అర్పించిన మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 19:(నవభూమి ప్రతినిధి)** ఈ సందర్భంగాబిజెపి అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ యువత మహారాజు ఛత్రపతి శివాజీ ని వారి కుటుంబం తల్లి జిజియమాత, కుమారుడు షంబాజీ, కోడలు ధర్మ రక్షణ విషయంలో పోరాడి ప్రాణాలు కూడా అర్పించిన వారి ఘనమైన పటిమను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో దేశానికి సనాతన దర్మానికి ఎలాంటి ఆపద వచ్చిన ముందుండి పోరాడి ధర్మాన్ని రక్షించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గోనె మల్లారెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి,ఆర్ నర్సింహా చారి, ఆర్ఎస్ఎస్ ఖండ కార్యవాహ్ బీ లక్ష్మారెడ్డి ఎన్ శ్రీపాల్ రెడ్డి,నల్ల రాజిరెడ్డి,గడీల రవీందర్ ముదిరాజ్ చింత రాము ముదిరాజ్ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కోళ్ల బత్తుల శివపై పోలీసులకు ఫిర్యాద్



**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 19:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో తెలంగాణ శెట్టిబలిజ సంక్షేమ సంఘం తరపున అధ్యక్షులు గుత్తుల మీరా కుమార్ ఆధ్వర్యంలో కోళ్ల బత్తుల శివ అనే వ్యక్తి పైన కంప్లైంట్ ఇవ్వడం జరిగింది, శెట్టిబలిజ కమ్యూనిటీకి సంబంధించిన మహిళలపైన అసభ్యకరంగా మాట్లాడుతూ శెట్టిబలిజ జాతిని కించపరిచే విధంగా వీడియోలు పోస్ట్ చేయడం జరిగింది, ఇతనిపైన క్రిమినల్ చర్య తీసుకోవాలని కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ శెట్టిబలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు, శ్రీ గుత్తులు మీరా కుమార్ , ప్రధాన కార్యదర్శి శ్రీ వెంకటేశ్వర రావు , శెట్టిబలిజ, ట్రెజరర్ పిల్లి నాగోపాలకృష్ణ, పెద్దలు, శ్రీ కడలి మృత్యుంజయుడు , వర్కింగ్ ప్రెసిడెంట్, శ్రీ విత్తనాలు భాస్కర్ రావు , వర్కింగ్ ప్రెసిడెంట్, చింతపల్లి వెంకటేశ్వరరావు గారు, ఆర్గనైజ్ సెక్రెటరీ, శ్రీ గుబ్బల లక్ష్మీనారాయణ గారు, శ్రీలం శ్రీనివాసరావు చింతల సంఘం సభ్యులు, రంగారెడ్డి నగర్ శెట్టిబలి సంఘ సభ్యులు, హైదరాబాద్, కొప్పిగుంట శెట్టి బలిజ సంఘం సభ్యులు పాల్గొన్నారు

## చత్రపతి శివాజీకి ఘన నివాళులు అర్పించిన పలువురు నేతలు

### శివాజీ ఉత్సవ కమిటీ అధ్యక్షులు దాసరి మల్లేశం ఆధ్వర్యంలో నిర్వహణ



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** చైతన్యపురి డివిజన్ పరిధిలోని చత్రపతి శివాజీ జంక్షన్ లో శివాజీ మహారాజ్ 395 వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, శివాజీ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దాసరి మల్లేశం, పేరాల చంద్రశేఖర్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొగల్ ల నియంతృత్వ పాలన ను అంతముందించి, మరాఠా సామ్రాజ్యాన్ని నిర్మించిన మహానీయుడు శివాజీ అని అన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేని వని కొనియాడారు. శివాజీ ధీరత్వం, పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమన్నారు. శివాజీ వేషధారణతో గుర్రాలపై ఊరేగింపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శివాజీ అభిమానులకు, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబాకాంత సుర్వే, అశోక్ కుమార్, ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, పి పవన్ కుమార్, దాసరి జయప్రకాష్, ధనరాజ్, శేఖర్ పటేల్, ఎం మోహన్, శివాజీ అభిమానులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు

## డైరెక్టర్ పిపికి సన్మానం

**కొత్తగూడెం ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:-**డైరెక్టర్ ప్రాజెక్ట్ ప్లానింగ్ కే వెంకటేశ్వర్లును బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్పొరేట్ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సింగరేణి అధికారులు, కార్మిక సోదరులు సెక్రెటేడ్ స్టాఫ్ సుమారు 100 మంది పైగా కలిసి వారికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఏ నాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ ఎం రమేష్, ,తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ సంఘాలు అభివృద్ధికి వారధులుగా నిలవాలి: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 19:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్ట డివిజన్ షిర్డీ హిల్స్ కాలనీ నూతన సంక్షేమ సంఘం అధ్యక్షులు బండ మహేందర్, కోశాధికారి కె.వినోద్ యాదవ్ లు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.సంక్షేమ సంఘాలు ప్రజాప్రతినిధులకు, కాలనీవాసులకు నిత్యం అందుబాటులో ఉండి అభివృద్ధికి వారధులుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామీ దేవస్థానం మాజీ ఛైర్మన్ వేణు యాదవ్, బస్తీ వాసులు నగేష్ పోచయ్య , స్వామీ దాస్, గోపాల్ ,విజయ్ , విష్ణు ,అనిల్, రాజు, బాబు నాయక్ , వీరారెడ్డి , లక్ష్మా రెడ్డి, సుందర్, కిషోర్, సాయి, జీవన్, నరేందర్ బండ, భాస్కర్, పవన్ మరియు రామకృష్ణ పాల్గొనడం జరిగింది.

## శివరాత్రి పర్వదినాన పూజలకు కొలనుకు ఆలయం కమిటీ ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 19:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం నల్ల పోచమ్మ దేవస్థానం కమిటీ సభ్యులు ఆలయ ధర్మకర్త శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ది శివరాత్రి రోజు రావాలనీ ఆలయం కమిటి ఆహ్వానించారు .అంగరంగ వైభవంగా జరగనున్న మహాశివరాత్రి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ పితాని శ్రీనివాస్ రావు, కోశాధికారి రమణ, నాగరాజు, లక్ష్మణ్, వెంకటేశ్వర రెడ్డి, ధనలక్ష్మి మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు